01ATP12FFF.qxd:01ATP12FFF.qxd 13/09/22 11:13 PM Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 13 సెప్టెంబర్ 2022 పేజీలు : 04


# స్పందన అర్జీలపై జాప్యం చేయకండి

**-జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్**



**శ్రీసత్యసాయిజిల్లా, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:**

ప్రతి సోమవారం ప్రజల నుండి వచ్చే స్పందన అర్జీల పట్ల ఎలాంటి జాప్యం చేయరాదని, ప్రజలకు ఎప్పటికప్పుడు అర్జీదారులకు సంతృప్తికర పరిష్కారాలు చూపించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు కలెక్టర్‌తో పాటు డిఆర్ఓ కొండయ్య, ఆర్‌డిఓ భాగ్యరేఖ వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన స్పందన గ్రీవెన్స్ కార్యక్రమం నందు జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజలతో 259 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను సావధానంగా విన్న కలెక్టర్ ఆయా అర్జీలను సంబంధిత అధికారులకు బదిలీ చేసి వెంటనే పరిష్కార మార్గం చూపాలని ఆదేశించారు. అర్జీలు రీ ఓపెన్ క్యాటగిరిలోకి వెళ్ళకుండా నాణ్యమైన పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందన్నారు.

**ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు వెంటనే పూర్తి చేయండి**

జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలైన సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లీనిక్‌లను రానున్న నవంబర్ మాసం లోపు పూర్తి చేయాలని, అందుకు సంబంధిత అధికారలు నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని, మడకశిర నియోజకవర్గంలో అగళి, అమరాపురం మండలాల్లో పనులు ఆలస్యంగా జరుగుతున్నాయని, వెంటనే వేగవంతం చేయాలని ఆదేశించారు. మరో వారంలోపు బిల్లులు జమకానున్నాయని, కాంట్రాక్టర్లకు ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుందన్న బరోసా కల్పించాలన్నారు. గోరంట్ల, హిందూపురం, నల్లమాడ, సోమందేపల్లి, తనకల్లు మడంలాల్లో ప్రభుత్వ భవనాలు నిర్మాణం వేగవంతం చేఆయలని, పేదల సొంతింటి కల నెరవేర్చినప్పుడు వారి కళ్ళల్లో ఆనందం,మనపై చూపించిన ప్రేమ ఎంతో సంతృప్తి నిస్తాయన్నారు. గృహ నిర్వాణాలలో మన జిల్లాను అగ్రగామిగా నిలపడంలో భాగస్వాములు కావాలని, మున్సిపాలిటీల యందు బిలో బేస్మెంట్ స్థాయిలో ఉన్న వాటిని ప్రారంభించేలా చర్యలుత ఈసుకోవాలని, బేస్మెంట్ స్థాయిలో ఉన్న వాటికి రూఫ్‌లెవల్ స్థాఇయలో ఉన్నవాటిని ఫినిషింగ్ స్థాయికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 413 కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్‌లు మంజూరు కాగా, ఇందులో ఇప్పటి వరకు కేవలం 130 మాత్రమే పూర్తయ్యాయని, మిగిలినవి 283 అక్టోబర్ నెలాఖరులోగా పూర్తి చేఆయలని ఆదేశించారు. ఈ అంశంలో పెండింగ్‌లో ఉన్న ఆయా మండలాలకు పెనుకొండ, సోమందేపల్లి, సికెపల్లి, ముదిగుబ్బ, కనగానపల్లి, తాడిమర్రి, కదిరి, నల్లమాడ, నల్లచెరువు, తలుపుల, అమడగూరు, బుక్కపట్నం, కొత్తచెరువు మండలాలకు సంబంధించి అధికారులతో సమీక్షించారు. మంగళవారంలోపు 3 సెంట్ల స్థలాన్ని కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ భవన నిర్మాణాలకు స్థల సేకరణ వేగవంతం చేయాలని ఎంపిడిఓలు, తహశీల్దార్‌లను మరియు మున్సిపల్ కమీషనర్‌లను ఆదేశించారు.

# స్పందన అర్జీలను బియాండ్ ఎస్ఎల్‌లోకి రానివ్వకుండా పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి



స్పందన గ్రీవెన్స్‌లో పిటీషన్ దారుల సమస్యలు వింటున్న జిల్లా కలెక్టర్



తమ సమస్యలను విన్నవించడానికి స్పందన గ్రీవెన్స్‌కు హాజరైన ప్రజలు

**అనంతపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త బ్యూరో**

స్పందన అర్జీలను బియాండ్ ఎస్ఎల్‌లోకి రానివ్వకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి జిల్లా అధికారులను ఆదేశించారు. అనంతపుంర కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమం అనంతరం అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెకట్ సమావేశం నిర్వహించారు. స్పందన కార్యక్రమంలో 418 అర్జీలను ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తోపాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జెసి కేతన్‌గార్గ్, డిఆర్ఓ గాయత్రిదేవి, ఆన్‌సెట్ సీఈఓ కేశవనాయుడు, ఆర్డిఓ మధుసూధన్, జడ్పి సీఈఓ భాస్కర్‌రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించే అర్జీలను నిర్ధేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. స్పందన కార్యక్రమం ఉద్దేశాన్ని ప్రతి ఒక్కరూ గుర్తెరిగి నాణ్యతగా అర్జీలను పరిష్కరించాలన్నారు. అర్జీల పరిష్కారంలో పిటీషనర్‌ను సంప్రదించి సంతృప్తి కరస్థాయిలో వారి అర్జీని పరిష్కరించడమే కాకుండా వారి ఫోటోలను కూడా తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. సంబంధిత వెబ్‌సైట్‌లో 125 ఫోటోలను అప్‌లోడ్ చేయాల్సి ఉండగా తొమ్మిది మాత్రమే అప్‌లోడ్ చేసి ఉన్నారన్నారు. ఇంత ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం సంబంధించి చేపట్టే పనులను సంబంధిత పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. ఇందుకు సంబంధించి సంబంధిత ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు గ్రామ/వార్డు సచివాలయాల వారీగా ఎంపిక చేసిన పనులకు ఎస్టిమేట్లు, సాంకేతిక వివరాలు, గుర్తించిన పనులఫోటోలు మొదలగు వాటిని పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు.

జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ శాఖలకు సంబంధించి ఉద్యోగుల పరిపాలనాపరమైన సమస్యలను స్పందన కార్యక్రమంలో ఇస్తున్నారన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి సంబంధించి మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ కింద 193 పిటీషన్లు పెండింగ్‌లో ఉఆన్నయన్నారు. ఎస్‌సి పిఆర్ 170, ఆర్ డబ్ల్యూ ఎస్ 131, ఏపి ఎస్పీ డిసిఎల్ 30, రెవెన్యూ సిసిఎల్‌ఏ 17, 25 ఇతర పిటీషన్లు పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని వెంటనే పరిష్కరించాలన్నారు. స్పందన కార్యక్రమం అనంతపురం జిల్లాలో జగనన్న స్పోర్ట్స్ క్లబ్‌ల ఏర్పాటుకు సంబంధించి జగనన్న స్పోర్ట్స్ క్లబ్ యాప్ పోస్టర్‌ను కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు. అదే విధంగా జిల్లా స్థాయి నషా ముక్త్ భారత్ అభియాన్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు.

# పేదల పక్షపాతి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మంత్రి ఉషాశ్రీ చరణ్



కుర్లపల్లిలో ప్రభుత్వ పథకాల గురించి తెలియజేస్తున్న మంత్రి

**కంబదూరు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

పేదల పక్షపాతి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ పేర్కొన్నారు. సోమవారం కంబదూరు వైఎస్ఆర్ విగ్రహం వద్ద సీఎం చిత్రపటానికి నాయకులతో సహా పాలాభిషేకం చేశారు. కుర్లపల్లి, మంద గ్రామాల్లోకి వెళ్లి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టి, ప్రతి గడపకు తిరిగి వారి సమస్యలు వింటూ వాటిని తక్షణమే పరిష్కరిస్తూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల గురించిన ప్రతి ఇంటికీ వెజల్లి వివరిస్తూ పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలకు జగనన్న మరో కానుక ఇచ్చారన్నారు. అక్టోబర్ 1 నుంచి ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీలు, వికలాంగులు, భవన నిర్మాణ కార్మికులకు వైఎస్ఆర్ కళ్యాణమస్తు పథకం అమలుకు ఆదేశాలు చేశారన్నారు. దీంతో 98.44శాతం హామీలు అమలు పూర్తి చేశామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు లక్ష, కులాంతర వివాహానికి 1.20లక్షలు, బిసిలకు 50వేలు, మైనార్టీలకు లక్ష, బిసి కులాంతర వివాహాలకు 75వేలు, వికలాంగుల వివాహాలకు 1.50లక్షలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బాబురెడ్డి, జడ్పిటిసి నాగరాజు, కంబదూరు మండల కన్వీనర్, యువనాయకుడు గంగాధర, నీలి శంకరప్ప, గోవిందు, భీమేష్, వెంకటేషులు తదితర నాయకులు పాల్గొన్నారు.



పిటీషనర్ల సమస్యలను వింటున్న ఎస్పీ

# ఎస్పీ దృష్టికి 90 పిటీషన్లు

**అనంతపురం క్రైం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

స్పందన పిటీషనర్లతో ముఖా ముఖిగా మాట్లాడి సమస్యల పరిష్కారం చూపాలని జిలా లెస్పీ పక్కీరప్ప కాగినెల్లి ఆదే శించారు. అనంతపురం జిల్లా పోలీసు కార్లాయంలో సోమవా రం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిటీషన్లు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి విచ్చేసి రస్తా వివాదాలు, కుటుంబ కలహాలు, అత్తా రింటి వేదింపులు, తదితర సమస్యలపై పిటీషన్లు అందజేసి ప్రజలు, చట్ట పరిధిలో సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని సంబంధిత పోలీసు అధికారులకు ఎస్పీ ఫోన్‌లో సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

# చౌక దుకాణాల ద్వారా సరసమైన ధరలకు సరుకులు అందించండి

**-అర్హులైన వారందరికీ దీపం పథకం ద్వారా ఎల్‌పిజి కనెక్షన్లు మంజూరు చేయండి -జాతీయ ఆహార భద్రతా చట్టం పర్యవేక్షణ కమిటీ సభ్యుడు జి.ఎన్.శర్మ**





సమావేశంలో మాట్లాడుతున్న జాతీయ ఆహార భద్రతా చట్టం పర్యవేక్షణ కమిటీ సభ్యుడు జి.ఎన్.శర్మ, హాజరైన అధికారులు దృశ్యం

**పుట్టపర్తిరూరల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

మండల స్థాయిలో తహశీల్దార్లు ప్రభుత్వ చౌకదుకాణాల ద్వారా సరసమైన ధరలకు ప్రజలకు అవసరమయ్యే సరుకులను అందించాలని జాతీయ ఆహార భద్రతా చట్టం పర్యవేక్షణ కమిటీ సభ్యుడు జి.ఎన్.శర్మ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరం నందు ఆహార భద్రత మరియు ప్రజా పంపిణీ వ్యవస్థపై సంబందిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎం.ఎల్.చిప్పా, పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, సంబంధిత శాఖల అదికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ, ప్రజా పంపిణీ వ్యవస్థ క్రింద అందించిన నాణ్యమైన బియ్యాన్ని దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు అందించాలన్నారు. అలాగే పి.ఎం.గరీబ్ కల్యాణ్ అన్న యోజన క్రింద ఉచిత బియ్యాన్ని సరఫరా చేయాలన్నారు. అర్హులైన వారందరికీ దీపం పథకం క్రింద ఎల్‌పిజి కనెక్షన్‌లు మంజూరు చేయాలని కోరారు.

ఆహార పంపిణీ కార్డు దారులకు చౌకదుకాణాల ద్వారా సబ్సిడీ రేటుతో పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం క్రింద బియ్యం, గోధుమ,చక్కెర, కిరోసిన్, కార్డుల జారీ, వినియోగదారుల వ్యవహారాలు అవసరమైన వస్తువుల ధరల పర్యవేక్షణ, బిపిఎల్ మహిళలకు ఎల్‌పిజి కనెక్షన్ల పంపిణీ మొదలైన వాటిని నిర్వమించాలని తెలిపారు. జిల్లాలో మూడు రోజులు మా పర్యటనలో భాగంగా జిల్లా ప్రజలు తమను బాగా ఆదరించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై మేనేజర్ కె.అశ్వర్థనారాయణ, డిఇఓ మీనాక్షి, సాంఘిక సంక్షేమ అధికారి శివలింగ ప్రసాద్, గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు, సంబందిత అధికారులు, డీలర్లు, తూనికలు, కొలతల అధికారులు పాల్గొన్నారు.

# ఆర్థికంగా దెబ్బతీసేందుకే బోర్లు పూడ్చి వేశారు

**- అగ్రహారంలో ఘటన..పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు**



బోర్లు పూడ్చివేసిన దృశ్యాలు



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న బాధితులు

**అనంతపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త బ్యూరో**

ప్రతిపక్ష పార్టీ టీడీపీకి అనుకూలంగా ఉన్నామని మాపై కక్షకట్టి ఆర్థికంగా దెబ్బతీయాలన్న ఉద్దేశ్యంతో మా బోరు బావులను పూడ్చి వేశారని, బత్తలపల్లి మండల తంబాపురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులపై తాడిమర్రిపోలీస్ స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేశారు. పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తంబాపురం గ్రామానికి చెందిన ఎస్సీ వర్గానికి చెందిన కిష్టప్ప కుమారడు ఆదినారాయణకు అగ్రహారం పొలం 493 సర్వేనెంబర్‌లో భూమి ఉంది. 3 ఎకరాల్లో చీనీ చెట్లు, 8 ఎకరాల్లో వేరుశనగ పంట, 3 ఎకరాల్లో కందిపంట సాగు చేస్తున్నారు. ఈ పంటల సాగు కోసం 2016లో బోరు వేశామని, అందులో నీరు తగ్గడంతో 2021లో మరోబోరు వేయడం జరిగిందన్నారు. రెండు బోర్లతో కలిపి పంటలు సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నామని, వీటికి 104, 105 సర్వీసు నెంబర్లుకలవన్నారు. అయితే తంబాపురం గ్రామంలో బాదుడేబాదుడు కార్యక్రమంలో మేము ముందుండి పాల్గొన్నామని చెప్పి మాపై కక్షకట్టిన తంబాపురం సర్పంచు తానే జయచంద్రారెడ్డి, వీరారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, కృష్ణారెడ్డిలు, మాపై కష్టకట్టారన్నారు. మమ్మల్ని ఆర్థికంగా దెబ్బతీసేందుకు ఆదివారం అర్ధరాత్రి జెసిబి సహాయంతో మా రెండు బోరు బాబులను పూడ్చి వేయడంతోపాటు స్టార్టర్ పెట్టెలను ఎత్తుకెళ్లారన్నారు.

పందుల కాపలాకు వెళ్లిన మామామ కిష్టయ్యను పెదిరించి,కులంపేరుతో ధూషించి నీకు నీ కొడుక్కు ఎవరు అడ్డు వస్తారో చూసుకోండంటూ బెదిరించి, బోర్లు పూడ్చిన చోటే మిమ్మల్ని పూడ్చుతామని బెదిరించారన్నారు.

ఈ విషయాన్ని బత్తల పల్లి టీడీపీ నాయకులకు తెల పగా టీడీపీ నాయకులు సుబ్బరాయుడు, నారాయణరెడ్డి, రమణ, రంగ నాయకులు, సురేంద్రనా యుదు, పల్లా శ్రీనివా [redacted] నులు, కూచి రామ్మోహన్ నాయుడులు, సంఘటనా స్థలానికి వచ్చి పరిశీలించి వైసీపీ నాయకులపై తాడిమర్రి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ.. పేద వారిని ఇలా ఇబ్బందులకు గురిచేయడం వైకాపా వారికి తగదన్నారు. ఏదైనా ఉంటే చూసుకోవాలని బోర్లు ఏం చేస్తాయని హెచ్చరించారు.

# పోలీస్ పరిధిలో చట్టపరమైన సమస్యలకు వెంటనే పరిష్కారం చూపండి : ఎస్‌పి రాహుల్ దేవ్ సింగ్



ఫిర్యాదు దారుల నుండి అర్జీలు స్వీకరిస్తున్న ఎస్‌పి రాహుల్ దేవ్ సింగ్

**పుట్టపర్తి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

ఆయా పోలీస్ స్టేసన్‌ల పరిదిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణ పరిష్కారం చూపించాలని, స్పందన ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి రాహుల్ దేవ్ సింగ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎస్‌పి కార్యాలయం నందు ఎస్‌పి రాహుల్ దేవ్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పందన కార్యక్రమం నందు జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజల ద్వారా 57 పిటిషన్లను స్వీకరించారు. ఈ సందర్భంగా బాధితుల సమస్యలను సావధానంగా విన్న ఎస్‌పి పిటిషనర్ల సమస్యలు అడిగి తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులకు వాటి పరిష్కారం కొరకు అర్జీలను బదలాయించారు. ముఖ్యంగా రస్తా వివాదాలుచ, సైబర్ నేరాలు, కుటుంబ కలహాలు, ఉద్యోగ మోసాలు, భర్త లేదా అత్తారింటి వేధింపులు తదితర సమస్యలను ప్రజలు ఎస్‌పికి స్వేచ్ఛగా వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పితో పాటు ఎఎస్‌పి రామకృష్ణప్రసాద్, ఎస్‌బి డిఎస్‌పి ఉమామహేశ్వర్ రెడ్డి, డిసిఆర్‌బి సిఐ సుబ్బారావు, సిసి రాఘవేంద్ర, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# వైసిపి నేత ఇంటికి సిబిఐ అధికారులు

**- విజయవాడకు రావాలని నోటీసు**

**హిందూపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

న్యాయమూర్తులకు వ్యతిరేకంగా గతంలో సోషియల్ మీడియాలో కొందరు పోస్టులు పెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో హిందూపురంకు చెందిన వైసిపి నేత, కౌన్సిలర్ మారుతిరెడ్డి ఫేస్‌బుక్ ఖాతా నుండి కూడా కొన్ని మెసేజ్‌లు వెళ్లినట్లు సిఐడి అధికారులు కేసు నమోదు చేశారు. అనంతరం ఈ కేసును సిబిఐకి బదిలీ చేశారు. దీన్ని సుమోటో కేసుగా స్వీకరించారు. హిందూపురంకు చెందిన మారుతిరెడ్డి అదేవిధంగా అనంత జిల్లాలో మరో అధికారపార్టీ ఎమ్మెల్యే సోదరుని ఇంటికి గతంలో సిబిఐ అధికారులు వచ్చి గంటల పాటు విచారణ జరిపారు. విచారణలో భాగంగా ఈ నెల 12న బెంగుళూరులో విచారణకు హాజరు కావాలని మారుతిరెడ్డికి ఈ నెల 7వతేదీ నోటీసులు పంపారు. విచారణకు హాజయ్యేందుకు తనకు నెల రోజుల పాటు గడువు కావాలని మారుతిరెడ్డి కోరారు. దీంతో సోమవారం మరోమారు సిబిఐ అధికారులు మారుతిరెడ్డి నివాసానికి వచ్చారు. అధికారులు వచ్చిన సమయంలో ఆయన అందుబాటులో లేకపోవడంతో మంగళవారం విజయవాడలో విచారణకు హాజరు కావాలని ఆయన సతీమణికి నోటీసులు అందచేసి వెళ్లిపోయారు. ఇదిలా వుండగా న్యాయమూర్తులపై సోషియల్ మీడియా వేదికగా పోస్టులు పెట్టడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ మారుతిరెడ్డిని సిబిఐ అధికారులు అరెస్ట్ చేసే అవకాశం వున్నట్లు తెలుస్తోంది. సిబిఐ అధికారులు హిందూపురం వచ్చినప్పుడు ఆయన అందుబాటులో వుండి వుంటే ఇక్కడే అరెస్ట్ చేసే అవకాశం వుండేదని అయినప్పటికి విజయవాడలో విచారణకు రావాలని మరో నోటీసు జారీ చేసిన సందర్భంలో విచారణకు పిలిచి అక్కడ అరెస్ట్ చేసే అవకాశం వున్నట్లు సమాచారం.



మారుతిరెడ్డి నివాసం వద్ద సిబిఐ అధికారులు

# లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూముల్లో దుక్కి దున్ని రైతులకు అప్పగిస్తాం

**- కంపెనీలతో కుదుర్చుకున్న ఒప్పందం ఎపిఐసి బయట పెట్టాలి - సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్, జిల్లాకార్యదర్శి జాఫర్**

అనంతపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త బ్యూరో

శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూములను రాష్ట్ర ప్రభుత్వం తిరిగి రైతులకు ఇవ్వని పక్షంలో తామే దుక్కిదున్ని భూములను రైతులకు అప్పగిస్తామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శిజాఫర్ సంయుక్తంగా పేర్కొన్నారు. ఆ పార్టీ అనుబంధం ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం నగర శివారుల్లోని ఎపిఐసి జోనల్ మేనేజర్ ప్రధాన కార్యాలయం ఎదుట సిపిఐ రైతు సంఘం నాయకులు ధర్నా చేపట్టారు. రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్,జిల్లా కార్యదర్శి జాఫర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ.. కోట్లు విలువ చేసే లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూములు సీఎం జగన్ తనమేనల్లుడు రవీంద్రారెడ్డికి దారాదత్తం చేసేందుకు కుట్ర జరుగు తోందన్నారు. వేల మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని 2009లో ఎపిఐసిలో ఒప్పందం కుదుర్చుకున్నారని గుర్తు చేశారు. 2013 భూ సేకరణ చట్టాన్ని అనుసరించి పరిశ్ర మలు, కంపెనీలు నిర్మించలేని పక్షంలో తిరిగి భూములు రైతులకే అప్పగించా లని డిమా ండ్ చేశారు. లేపాక్షి హబ్ భూములు అప్పట్లో 150 కోట్ల పెట్టుబడితో తీసుకున్నారని అభ్రివృద్ది కోసం రైతులకు తాము కూడా నచ్చ జెప్పామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున, రూరల్ మండల కార్యదర్శి రమేష్, ఆ పార్టీ రైతు సంఘం నాయకులు, కార్యదకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ రాష్ట్ర నాయకులు జగదీష్

## బిబిఎ కోర్సుపై అవగాహన సదస్సు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

అనంతపురంలోని ఆర్ట్స్ కళాశాలలో కొత్తగా ప్రారంభించిన ఈవెంట్ మేనేజ్మెం ట్లో బిబిఎ కోర్సు పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా విచ్చేసిన ప్రొఫెసర్ మురళీ కృష్ణ మాట్లాడుతూ.. ఈవెంట్ మేనేజ్మెంట్లో బిబిఎ చదవడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలిపారు. భారతదేశంలో, బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ లేదా బిబిఎ అనేది మేనేజ్మెంట్లో తమ కెరీర్లను ముందుకు తీసుకెళ్లాలని కోరుకునే వారికి బాగా ఉపయోగపడే అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులలో ఒకటి. స్టేజింగ్ ఈవెంట్లు, స్పాన్సర్లు లేదా ఉద్యోగులతో చిన్న సమావేశాలు లేదా పెద్ద సమావేశాలు, పెళ్లిళ్లు, పేరంటాలు, పుట్టిన రోజు పంక్షనక్షన్లు విజయవం తంగా నిర్వహించే నైపుణ్యా లు అందించే కోర్సు ఈవెంట్ మేనేజ్మెంట్లో బిబిఎ. అంతేకాకుండా నిర్వ హక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి సహాయపడుతుందన్నారు. కళా శాల ప్రిన్సిపాల్ దివాకర్రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన న్యూ ఎడ్యుకేషన్ పాలసీ 2020కి అనుగుణంగా ఈ బిబిఎ ఈవెంట్ మేనే జ్మెం ట్ కోర్సు ని రూపొందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్సు కోఆర్డినే టర్ లెఫ్టినెంట్ డాక్టర్ రంగనాథ్, కామర్స్ అధ్యాపకులు శ్రీరాములు, ప్రభాక ర్రెడ్డి, వెంకటస్వామి, షర్మిల, సుమంగళి, విద్యార్థులు విరివిగా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రొ.మురళీ కృష్ణ

### ప్రభుత్వ ఐటిఐలో ఉచిత స్వల్ప కాలిక శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

అనంతపురంలోని ప్రభుత్వ బాలుర ఐటిఐలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ, హిటాచి సంయుక్త ఆధ్వర్యంలో 3 నెలల ఉచిత స్వల్ప కాలిక నైపుణ్య శిక్షణ కోర్సుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిఐ ప్రిన్సిపాల్ ఎ.మహబూబ్బీ, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ మేనేజర్ శ్రీకాంత్రెడ్డిలు సంయుక్త ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి పాస్/ఫెయిల్, ఎయిర్ కండీషన్, రిపేరీ అండ్ మెయింటెనెన్స్ కోర్సులో 90 రోజుల శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తారు. ప్రభుత్వం అందించే సర్టిఫికెట్ను మంజూరు చేస్తారు. ఆసక్తిగల అభ్యర్థులు అర్హత పత్రాలు, ఆధార్; పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకురి రావాలని, ఇతర సమాచారం కొరకు 90908001574, 9603798557లో సంప్రదించాలని కోరారు.

### విధులకు హాజరైన ఎస్సీ వెల్ఫేర్ డిడి

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ వై.విశ్వమోహన్రెడ్డి సోమవారం విధులకు హాజరయ్యారు. ఆయన వ్యక్తిగత కారణాల వల్ల 15 రోజులపాటు సెలవు పెట్టిన విషయం అందరికీ తెలిసిందే. ఇన్ఛార్జ్ డిడిగా అనంతపురం ఏఎస్డబ్ల్యూఓ దామోదర్రెడ్డి వ్యవహరించారు. డిడి తన సెలవులను ముగించుకుని తిరిగి సోమవారం విధుల్లోకి జాయిన్ అయి స్పందనకు హాజరయ్యారు.

## ఆముదం పంటలో బూజు తెగులు

శింగనమల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

గత వారంరోజులుగా జిల్లాలో అంతా విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో, మబ్బులతో కూడిన వాతావరణం నెలకొని ఉండటంతో ఆముదం పంటలో బూజు తెగులు, కాయకుళ్లు తెగులు వచ్చే అవకాశం చాలాఎక్కువగా ఉందని మండల వ్యవసాయ అధికారి చిన్నమ్మ పేర్కొన్నారు. సోమవారం ఆమె పత్రికా ప్రక టన విడుదల చేస్తూ భూజు తెగులు లేదా కాయకుళ్ల తెగులు ముఖ్యంగా కొన్ని కాయల పైన గోదుమ రంగు మచ్చలు ఏర్ప డి, తరువాత గెల అంతా వ్యాపిస్తుంది. తెగులు సోకిన బాగాలపైన దూది పింజలాంటి బూడిద లేదా గోదుమ వర్ణపు శిలీంధ్ర పెరుగుదల కనిపిస్తుంది. ఇది ఒక మొక్క నుంచి ఇం కో మొక్కకు వ్యాప్తి చెందుతాయి. ఆముదం గెల వేసే సమయంలో గాలితో తేమ 90 శాతం పైన ఉండి రాత్రి ఉష్ణోగ్రత 22 డిగ్రీల సెల్సియస్ కన్నా తక్కువగా ఉంటే ఎడతెరిపి లేకుండా 5 నుంచి 6 రోజులుగా వర్షాలు పడుతున్నప్పుడు ఈ తెగులు ఎక్కువగా ఆశిస్తుందన్నారు. ఈ తెగులు నివారణకు వర్షాలసూ చన తెలిసిన వెంటనే వర్షానికి 6 నుంచి 8 గంటల ముందు లీటరు నీటికి 1 గ్రాము కార్బండైజెమ్, లేదా ఒక గ్రామ్ థయో ఫియోనైట్ లేదా త్రోఫి కోనాజల్ కలిపి మొక్క అంతా తడిసేలా పిచికారి చేయాలి. వర్షాలు తగ్గాక మరల 6 నుంచి 8 గంటల్లోపు మళ్లీ లీటరు నీటికి 1 గ్రామ్ కార్బండైజన్తో పిచికారి చేయాలన్నారు. ఒకవేళ తెగులు సోకినట్లైతే తెగులు సోకిన కాయల ను, గెలను కోసి పొలానికి దూరంగా వేసి కాల్చి వేయాలన్నారు. వర్షాలు తగ్గిన తర్వాత నేలలో తేమ ఉన్నప్పుడు ఎకరానికి 20 కెజిల యూరియా, 10 కిలోల పొటాష్ ఎరువులను అదనంగా పైపాటిగా వేసినట్లైతే తర్వాత వచ్చే గెలలు బాగా వచ్చి నష్టాన్ని కొంత వరకు తగ్గించుకునే వీలుంద న్నారు.



ఆముదంకు బూజు తెగులు వచ్చిన దృశ్యం

### టిడిపి డాక్టర్ సెల్ రాష్ట్ర కమిటీలో ఉమ్మడి అనంత జిల్లాకు ప్రాధాన్యత

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు జాతీ య ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు తెలుగు దేశం పార్టీ డాక్టర్ సెల్ రాష్ట్ర కమిటీలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు ప్రాధాన్యత కల్పిం చినట్లు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెంనాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన మైనార్టీ నేత సిఎస్ ఇస్మాయిల్ ఆజాద్, అనంత పురం పార్లమెంట్ నియోజకవర్గం శ్రీపాద డెంటల్ ఆసుపత్రి అధినేత డాక్టర్ పిఎన్.లక్ష్మిప్రసాద్, గుంతకల్లు నియోజకవర్గానికి చెందిన ఎస్.జావేద్ తదిత రులను టిడిపి రాష్ట్ర డాక్టర్సెల్ ప్రధాన కార్యదర్శిలుగా నియమించడం జరిగిందన్నారు.

### స్పందనకు వచ్చే ఫిర్యాదులు పరిష్కరానికి సిబ్బంది కృషి - తహశీల్దార్

అనంతపురం రూరల్,సెప్టెంబర్12ప్రభాతవార్త:

అనంత రూరల్ మండల తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించే స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు వాటి పరిష్కరానికి సిబ్బం ది అందరు కృషి చేయాలని తహశీల్దార్ శ్రీధరమూర్తి పేర్కొన్నారు. సోమవారం అనంత రూరల్ మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీధరమూర్తి ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకంచారు. ఈ స్పందన కార్యామానికి వివిధ సమస్యలకు గల ఫిర్యాదులు వచ్చాయని ఆయన తెలిపారు. స్పందనలో ప్రజల నుంచి వచ్చే ఫిర్యా దుల పరిష్కరానికి మండల సిబ్బందితో కలసి కృషి చేయడం జరుగ ుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి చంద్రకుమార్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆలమూరు సుబ్బారెడ్డి,యూత్ కన్వీనర్ శ్రీనివాసులు,లింగమయ్య,ఎంపిటిసి సంజీవరాయుడు,ఎంపిడిఓ వెంకట చలపతి, వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్వరప్రసాద్, శ్రీనివాసులురెడ్డి, హౌసింగ్ ఏఈ వినోద్కుమార్,ఆర్బ్యూఎస్ అధికారి అంజినేయులు, చందన,ఏపిఎం నల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

### రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్రెడ్డి ఆత్మకూరు మండలంలో గడప గడప షెడ్యూల్

ఆత్మకూరు సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

రాష్ట్రా ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి తలపెట్టిన గడప–గడప మన ప్రభుత్వం కార్యాక్రమాన్ని ఆత్మకూరు మండలంలో రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్రెడ్డి ఈనెల 14వ తేది నుండి తలపెట్టారని వైఎస్ఆర్ నాయకులు చంద్రశేఖర్రెడ్డి, అతికిరెడ్డి, ఫణిరెడ్డి,గూలి కొండారెడ్డి తెలియజేశారు.14వ తేదిన సింగంపల్లి తాండా,15న సింగంపల్లి,16 ,పంప నూరు ,17,పంపనూరు తాండా,19,20, తేదిన పి,యాలేరు,21 తేదిన వై,కొత్తపల్లి, 22,పి,సిద్దరాంపురం,23,24న,తలుపూరు, 26వ తేదిన వడ్డిపల్లి,చివరన 27వ తేదిన ఆత్మకూరులో నిర్వహిస్తూన్నట్లు పేర్కొ న్నారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై గడప గడ పకు వెళ్ళి సమస్యలు తెలుకొని వాటి పరిష్కారానికి కృషి చేద్దామని నాయ కులు పిలుపునిచ్చారు.కావున వాలంటీర్లు,ఆధికారులు,నాయకులు తప్పక పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కన్వీనర్లు బాలపో తన్న, వాసుదేవరెడ్డి, పి,నరసింహారెడ్డి,దాబా మల్లన్న, అంజినప్ప,వడ్డిపల్లి సర్పంచ్ లక్ష్మి నారాయణరెడ్డి,సింగల్ విండో డైరెక్టర్ లక్ష్మినారా యణరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్టియుసి ఆధ్వర్యంలో విద్యాగ్రహ దీక్ష

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

టిఎన్టియుసి ఆధ్వర యంలో విద్యాగ్రహ దీక్ష కలెక్టర్ ఆఫీసు వద్ద దీక్షకి పోలీసులు అనుమతి ఇవ్వనందున ఎన్టీఆర్ సర్కిల్ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద టిఎన్ఎస్ఎఫ్ నేతల దీక్ష చేయడం జరిగింది. జీవో నెంబర్ 77 రద్దు చేసి పిజి విద్యార్థులకు ఫీజు రీయెంబర్స్మెంట్ వర్తిం పజేయాలని పునరుద్దరించి పేదలకు ఉచిత విద్యను అందించాలని, పాఠశాల విలీన, ప్రక్రియకు సంబంధించిన జీవోలు 84, 85, 117, 128 తక్ష ణమే రద్దు చేయాలని, విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలు అందుబాటులోకి తెచ్చి విద్యా కానుక యూనిఫారం పూర్తి స్థాయిలో అందరికి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్గోపాల్రెడ్డి, అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు ధనుంజయ నాయుడు, ప్రధాన కార్యదర్శి లోకేష్ యాదవ్, ఆత్మకూరు మండల కన్వీనర్ ముట్టాల శ్రీనివాసులు, రాష్ట్ర నాయకులు బండి పరుశురామ్, సురేష్ కురుబ, జిల్లా నాయకులు కురుగుంట మనోజ్, బి.సుధాకర్, శివయాదవ్, అంకె గంగాద్రి, శివ, పునీత్, అరవింద్మోహన్, మనోజ్, గోపాల్, జగదీష్, సుమంత్ రాయల్, టిఎన్ఎస్ ఎఫ్ నాయకులు నిరసన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



నిరసన తెలియజేస్తున్న టిఎన్టియుసి నాయకులు

## వడ్డే మల్లెల నాగరాజు కుటుంబాన్ని ఆదుకోవాలి

**- జిల్లా బిజెపి బిసి కార్యదర్శి గంగాధర్ వడ్డే రాజులు**

శింగనమల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆకులేడు గ్రామంలో ఈ నెల 7వ తేదిన కొండలో రాళ్లు కొడుతూ ప్రమాద వశాత్తుమరణించిన వడ్డే మల్లెల నాగరాజును ప్రభు త్వం వెంటనే ఆదుకోవాలని సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ భవనంలో నిర్వహించిన స్పం దన గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా బిజెపి బిసి కార్యదర్శి గంగాధర్ వడ్డే రాజులు, జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్గార్గ్, ఆర్డిఓ మధుసూధన్ను కలిసి వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఇటు వంటి ప్రమాదాలు జరగకుండా వడ్డెర్లకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉండాలని కోరారు.



జాయింట్ కలెక్టర్తో మాట్లాడుతున్న దృశ్యం

## కొడాలి నాని చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

**- 27వ డివిజన్ తెలుగు దేశం పార్టీ నాయకులు**

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

కొడాలి నాని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్లపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని నగరంలోని 27వ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ.. తెలుగు దేశం పార్టీ మంచికి మారుపేరు, క్రమశిక్షణకు పెట్టి ంది పేరు. నందమూరి కుటుంబం అటువంటి కుటుంబం అన్నారు. అలాంటి కుటుంబ ఆడపడుచుని నీచాతినీచంగా కొడాలి నాని అనే వ్యక్తి మాట్లాడటం సబబు కాదన్నారు. చంద్రబాబునాయుడు ఒకసారి కన్నెర్ర చేస్తే 50 లక్షల మంది కార్యకర్తలు ఉన్న మా పార్టీ ఒకేసారి ఉమ్మితే కొట్టుకుపోతుంది వైఎస్ ఆర్సి అన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు పునరావృతం క ఆకుండా నోరు అదు పులో పెట్టుకోవాలని లేదంటే కొడాలి నానిని చెప్పులతో కొట్టి ఊరేగిస్తా_ము అంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సరి పూటి రమణా, రాష్ట్ర బిసి సెల్ జనరల్ సెక్రెటరీ దాసరి శ్రీధర్, మాజీ యా దవ కార్పొరేషన్ డైరెక్టర్ నారాయణస్వామి యాదవ్, బిసి సెల్ నగర అధ్యక్షులు గోపాల్గౌడ్, బిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గంగవరం బుజ్జి, టిఎన్టియుసి నగర అధ్యక్షులు పూల బాషా, రజాక్, మారుతిగౌడ్, నాగరాజు, ముబారక్, షఫీ, బాషా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

## రెడ్డి సంఘం నాయకుడిపై చర్యలు తీసుకోండి

**- ఎస్సీ, ఎస్టీవిజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు**

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం పై అనుచిత వ్యాఖ్యలు చేసినటు వంటి ఏపి రెడ్డి సంఘం నాయకుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అనంతపురం రేంజ్ డిఐజిని కలిశారు. అనం తపురం జిల్లాలో రోజురోజుకు ఎస్సీ, ఎస్టీలపై దాడులు, దౌర్జ న్యాలు ఎక్కువయ్యాయని, వీటిని అరికట్టాలని డిఐజికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా.తిరుపాలు, జిల్లాఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, నేరమెట్లఎల్లన్న, ఎస్సీ, ఎస్టీ ఫోరం జిల్లా అధ్యక్షులు చిన్న పెద్దన్న, ఏపి ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సాకే బాబు, పెద్దన్న, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రమేష్, విసికె పార్టీ, ఎమ్మార్పి ఎస్ జయప్రకాష్, వెంకటాపురం చంద్ర, బానశీన, అప్పాటీం చిన్న ఆంజినే యులు, ఎమ్మార్పిఎస్ నాయకులు చిన్నంపల్లి ఓబులేసు, సత్తమయ్య, కొరపాడు రమణ, కురుగుంట గోవిందు, మరూరు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



డిఐజికి ఫిర్యాదు చేస్తున్న నాయకులు

# ఒకే ఎంఈవో...రెండు జిల్లాల్లో విధులు...!

**- అదనపు బాధ్యతలు తొలగించాలని ఆర్జేడీ, డీఈవోలకు వినతి - అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్న విద్యాశాఖ - మానసికంగా ఇబ్బందులు పడుతున్న ఎంఈవో సాయిక్రిష్ణ**

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

ఒక అధికారి లేదా ఉద్యోగి తన విధులను పూర్తి స్థాయిలో నిర్వర్తించడానికే ఇబ్బంది పడుతుంటారు. అలాంటిది ఒక ఎంఈవోకు రెండు జిల్లాల్లో ఒక్కొక్క మండల బాధ్యతలు అప్పగిస్తే ఆయన ఏ విధంగా విధులు నిర్వర్తిస్తారో అదనపు బాధ్యతలు అప్పగించిన విద్యాశాఖ ఉన్నతాధికారులకే తెలియాలి. అనం తపురం జిల్లాలో కంబదూరు మండల విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న సాయిక్రిష్ణకు 2019లో రామగిరి మండల ఎంఈవో (ఎఫ్ఏసీ) బాధ్యతలను అప్పగిస్తూ విద్యాశాఖ కడప ఆర్జేడీ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతపురం జిల్లా ఒక్కటిగానే ఉన్ననాళ్లు ఒక రోజు ఒక మండలంలో, మరొక రోజు మరొక మండలంలో విధులను నిర్వర్తించారు. కానీ అనంత పురం జిల్లాలోనే కొత్తగా శ్రీ సత్యసాయి జిల్లాను దాదాపు ఆరు నెలల క్రితం ఏర్పాటు చేశారు. అప్పుడు రెండు జిల్లాలో విద్యాశాఖ పాలన వేర్వురుగా కొనసాగుతోంది. రెండు జిల్లాలోనూ ఒకే రోజు ఎంఈవోలతో కలెక్టర్ లేదా డీఈవో మీటింగ్, కార్యక్రమాలు ఏర్పాటు చేసినప్పుడు ఆ ఎంఈవో ఆ రోజు ఏ జిల్లాలో హాజరు కావాలో అర్థంకాక మానసికంగా ఇబ్బందులకు గురవుతు న్నారు. అందులో భాగంగా ఇటీవల రెండు జిల్లాలోనూ ఎంఈ వోలతో కలెక్టర్–డీఈవో ఒకే రోజు సమావేశం పెట్టినప్పుడు ఆ ఎంఈవో ఒక జిల్లాలో మాత్రమే హాజరయ్యారు. మరొక జిల్లాలో హాజరుకాకపోవడంతో ఉన్నతాధి కారులు ఆయన తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో ఆ ఎంఈవో తనకు రామగిరి మండల ఎంఈవో అదనపు బాధ్యతలను తొలగించాలని విద్యాశాఖ ఆర్జేడీ, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల డీఈవోలకు పలు మార్లు లెటర్లు ఇవ్వ డం జరిగింది. రామగిరి ఎంఈవోగా అదనపు బాధ్యతలు కనగానపల్లి ఎంఈవోకు అప్పగిస్తే ఆమె కూడా నిరాకరిం చిందని తెలిసింది. ఆ తర్వాత ధర్మవ రం ఎంఈవోకు ఇద్దామనుకుంటే అప్పగికే ఆయన రెండు మండలాల విధులు నిర్వర్తిస్తున్నారు, ఈ మండలం కూడా ఇస్తే మూడు మండలాల విధు లు నిర్వర్తించడం కష్టమని భావించి అప్పటి నుంచి విద్యాశాఖ ఉన్నతాధికారులు ఇప్పుడు తొలగిస్తాం, అప్పుడు తొలగిస్తాం అంటూ నేటికి ఆ ఎంఈవోకు రామగిరి మండల ఎంఈవో అదనపు బాధ్యతలు తొలగించకపోవడం గమ నార్హం. దీంతో ఆ ఎంఈవో గత మూడేళ్లుగా మానసికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పంది ంచి కంబదూరు ఎంఈవోకు రామగిరి ఎంఈవో ఎఫ్ఏసీ బాధ్యతలను తొలగిం చాలని ఎంఈవో సంఘంలోని నాయకులు, ఆ రెండు మండలాల్లోని పలువురు ఉపాధ్యాయులు కోరుతున్నా రు. అయితే దీనిపై ఉన్న తాధికారులు ఏవిధంగా స్పందిస్తారన్నది వేచి చూడా ల్సిందే. దీనిపై వివరణ అడిగేందుకు ఆర్జేడీ వెంకట క్రిష్ణారెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా డీఈవో మీనాక్షిలకు వార్త విలేఖరి ఫోన్ చేయగా వారిద్దరూ స్పందించలేదు.



ఎంఈవో సాయిక్రిష్ణ

## సీపీఐ జాతీయమహా సభలను జయప్రదం చేయండి

శింగనమల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

అక్టోబర్ 14 నుంచి 18వ తేది వరకు అమరావతిలో భారీ ఎత్తున జరగనున్న భారత కమ్యునిస్టు పార్టీ సిపిఐ 24వ జాతీయ మహా సభలను విజయవంతం చేయాలని నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి టి. నారాయణస్వామి, జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి చెన్నప్ప యాదవ్లు పేర్కొన్నారు. సోమవారం వారు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో కరపత్రా లను విడుదల చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కమ్యునిస్టు ఉద్యమాలకు ప్రజా పోరాటాలకు పురిటి గడ్డగా ఉమ్మడి రాష్ట్రం నుంచి రాష్ట్ర రాజకీయ రాజధానిగా పేరు ప్రఖ్యాతలు గాంచిన విజయవాడ నగరంలో సిపి ఐ మహా సభలకు ఆతిథ్యం ఇవ్వబోతోందని, ఈ సభలకు ప్రపంచ వ్యాప్తంగా కమ్యునిస్టు పార్టీ రథసారధులు, వక్తలు పాల్గొని సందేశం ఇస్తారన్నారు. కావున పెద్ద ఎత్తున నియోజకవర్గ వ్యాప్తంగా కమ్యునిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు తరలి వచ్చి సిపిఐ 24వ జాతీయ మహా సభలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి తరిమెల రామాంజినేయులు, సహాయ కార్యదర్శిలు మధుయాదవ్, ఓబులపతి, చేనేత మధు, శ్రీనివాసులు, వెంకటరెడ్డి, భయన్న, చంద్రశేఖర్, ఆదినారాయణ, చెన్నప్ప, లక్ష్మిరంగయ్య, కొరనాగప్ప, శ్రీనివాసులు, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు విడుదల చేస్తున్న సిపిఐ నాయకులు

## గిరిజనులకు వైఎస్ఆర్ పెళ్లి కానుక గొప్ప వరం

**- గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు నాయక్**

శింగనమల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం అడవుల్లో,మైదాన ప్రాంతాల్లో జీవించే గిరిజనులందరూ పేదలే. అటువంటి వారికి వైఎస్ఆర్ పెళ్లి కానుక ప్రకటించడం గొప్ప వరమని గిరిజన ప్రజాసమాఖ్య రాష్ట్రప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు నాయక్ పేర్కొన్నారు. సోమవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ పేదల బ్రతుకు తెరువు కష్టతరం అనుకుంటున్న తరుణంలో వారి ఇళ్లల్లో పెళ్లి ఖర్చు భరించలేక తీవ్ర ఇబ్బందులు పడుతారని, అటువంటి వారికి వైఎస్ఆర్పెళ్లి కానుక పేరుతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి గిరిజనులకు లక్ష రూపాయలు, కులాంతర వివాహం చేసుకున్న వారికి 1.20లక్షలు ప్రకటించడం అభినందనీయమని అందు కుగాను గిరిజనులు పెద్ద ఎత్తున సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం కేవలం ఎన్నికల కోసమని పెళ్లికానుక ప్రకటించి మాట నిలబె ట్టుకోలేదని ఆయన విమర్శించారు.



శ్రీనివాసులు నాయక్

## గుడ్ టచ్ బ్యాడ్ టచ్పై అవగాహన

గార్లదిన్నె, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని కల్లూరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ కేంద్రం సిబ్బంది పాఠశాలలో చదువుతున్నటువంటి బాలికలకు గుడ్టచ్ బ్యాడ్ టచ్, పౌష్టికాహార మాసోత్స వాలలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగానే కిషోర బాలికలు వారి ఎదుగుదల దశలో తీసుకోవాల్సి నటువంటి పౌష్టికాహార విలువలు వాటి ప్రాముఖ్యతలపై బాలికలకు తెలియజేస్తూ రక్తహీనతకు బాలికలు గురికా కుండా రుతు క్రమంలో ప్రతి ఒక్కరు వారు ఎదుగుదలకు తగ్గట్టు పౌష్టికా హారం శక్తివంతంగాఉండటం జరుగుతుందని వారు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, లక్ష్మిప్రమీళ, రమాదేవి, శాంతమ్మ, రమాదేవి, గౌరమ్మ, ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, ఆశావర్కర్లు రత్నమ్మ, హుస్సేన్బి, సుజాత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## తాగునీరు కొరకు ఎవరు ఇబ్బంది పడకండి అందరికీ అందజేస్తాం - ముంటిమడుగు కేశవరెడ్డి

గార్లదిన్నె, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో కల్లూరు గ్రామ పంచాయితీకి త్రాగునీరు అంతరాయం వల్ల ఎవరు ఇబ్బంది పడకుండా ప్రతి ఒక్కరికీ తాగునీరు ట్యాంకర్ ద్వారా ఉచితంగా అందజేయడం జరుగుతుందని శింగనమల నియో జకవర్గం తెలుగు దేశం పార్టీ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో సోమ వారం ఉచితంగా నీటిని పంపిణీ చేయిం చారు. పంచాయితీ పరిధిలోని ఎగువపల్లి మారుతినగర్, ఇందిరమ్మ కాలనీ మెయిన్ బజార్, పలు కాలనీ లకు ఉచిత నీరు సరఫరా చేయడం జరుగుతు ందని వారు తెలియజేశారు. ఎవరైనా నీరు కావాల్సి ఉంటే తెలియ జేస్తే అలాంటి వారి ప్రాంతాలకు నీటిని ట్యాంకర్ల ద్వారా అందించడం జరుగుతుం దని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు దబ్బర శ్రీనాథ్నాయుడు, సుధాకర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్న దృశ్యం

### పాపంపేటను అభివృద్ధి బాటలో నడిపిస్తాం

**ఎంపిపి గుజ్జల వరలక్ష్మి,మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపాల్రెడ్డి.**

అనంతపురం రూరల్,సెప్టెంబర్12ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం పాపంపేట గ్రామ పంచాయితీని అభివృద్ధి బాటలో నడిపిస్తామని రూరల్ మండల ఎంపిపి గుజ్జల వరలక్ష్మి,రాప్తాడు మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపాల్రెడ్డి,మండల కన్వీనర్లు గోవిందరెడ్డి, పవన్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్రెడ్డి పంచాయితీలోని ప్రతి కాలనీలో సిసి రోడ్లు,డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో ఆయన ఆదేశాల మేరకు పాపంపేట పంచాయితీలోని సచివలయ సమీపంలో రూ.10 లక్షల వ్యయంతో సిసిరోడ్డు ఏర్పాటుకు సోమవారం భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే సహాయ సహకారాలతో రూరల్ మండలంను అభివృద్ధి బాటలో నడిపించడం జరుగుతుందన్నారు.

## ఎమ్మెల్సీగా గెలిపిస్తే వారధిగా పనిచేస్తా

**పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి యం.వి.రామచంద్రారెడ్డి**



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి యం.వి.రామచంద్రారెడ్డి

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి యం.వి. రామచంద్రారెడ్డి సోమవారం అనంతపురంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అన్ని పాఠశాలలు, కళాశాలలు, విశ్వ విద్యాలయాలు, అధ్యాపక బృందాలు బలపరుస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్సీ అభ్యర్థి నగరంలోని ఉపాధ్యాయ భవన్లో స్థానిక సంఘాలతో పరిచయ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ..అనంతపురం జిల్లాలో ఎమ్మెల్సీ అభ్యర్థికి ఇంత ఘనంగా సహకారం అందించి, ప్రోత్స హిస్తున్న వారికి ధన్యవాదలు తెలిపారు. ఎమ్మెల్సీగా తన గెలుపు ఉపాధ్యాయ బృందం భాగస్వామ్యంతో సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి పాఠశాల, కళాశాల, విశ్వ విద్యాలయాల్లోని అధ్యాపకుల సాధక బాధకలను సవివరంగా తెలిసిన వాడిగా తనవంతు సమన్వయంతో వారి సమస్యలను పరిష్కరించే విధంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. పలు ఉపాధ్యాయ సంఘాలు తనకు మద్దతు తెలుపుతూ తమ కుటుంబ సభ్యునిగా చేసుకొని తనను ఆదరిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల, ఎస్ఆర్ఐటి, ఎస్వీఐటి కళాశాలల అధ్యాపక బృందంతో సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్కరి మద్దతూ తనను విజయపథం వైపు నడిపిస్తోందని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలు తన సమస్యలుగా తీసుకుని పరిష్కరిస్తానని, ఎమ్మెల్సీగా తనకు అవకాశం కల్పిస్తే టీచర్లకు, కరస్పాండెంట్లకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తానని, అందువలను తనకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అపుస్మా జిల్లా అధ్యక్షులు కె.పుల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.చంద్ర, కోశాధికారి ఇగ్బాల్, స్టేట్ కోఆర్డినేటర్ రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, రాష్ట్ర, జిల్లా నాయకులు నాగరాజు, సూర్యనారా యణ, శశిభూషణ్రెడ్డి, మధుసూదన్రెడ్డి, నాగపీరయ్య, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో నగర్ కార్మికుల సమస్యలు తీర్చండి

అనంతపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త బ్యూరో

ఆటో నగర్ కార్మికుల సమస్యలు తీర్చండని స్థానిక ఆటో నగర్ యూనియన్ కార్మికులు కలెక్టర్ ఆఫీసులో వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆటో నాజ ర్ కార్మికులు నగరంలో ఉన్న మెకానిక్ షెడ్లు మొత్తం ఆటో నగర్కు తరలించాలని ఆటో నగర్ పక్కన ఉన్న ప్రభుత్వ భూమిని ఆటో నగర్ కార్మికులని కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్య క్ర మానికి ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర అదికార ప్రతినిధి అమ్మా టీం ఇసి మెంబర్స్ గౌరవ అధ్యక్షులు ఫిరోజ్ అహ్మద్ విచ్చేసి ఎన్నికల సమ యంలో కార్మికులకు పెద్ద పీట వేస్తామన్న ముఖ్యమంత్రి మా అనంతపురంలో ఉన్న కార్మికుల సమస్యల మీద పట్టలేదా మీకు కార్మికుల ఓట్లు కావాలి వారి సమస్యలు తుంగలో తొక్కు తారా, ఆటో నగర్కార్మికుల కష్టాలు మీ వరకు వచ్చినా కూడా మీరు స్పందించక పోతే వారు ఎవరిని అడగాలి, ఆవూరి ఎమ్మెల్యేని వేడుకుంటే మీరు మాకు సంబ ంధం లేదని మీ ఓట్లు రాప్తాడులో లేవని మీ సమస్య మా సమస్య కాదు అని బల్ల గుద్ది చెప్పారు.



నిరసన తెలియజేస్తున్న ఆటో నగర్ కార్మికులు

### ముస్లీం,మైనార్టీల సంక్షేమమే సింఎం జగన్ ధ్యేయం

అనంతపురం రూరల్, సెప్టెంబర్12ప్రభాతవార్త:

రాష్ట్రంలోని ముస్లీం, మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ,బిసిల సంక్షేమమే సిఎం వైఎస్. జగన్మోహన్రెడ్డి ధ్యేయమని మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపాల్రెడ్డి, ఎంపిపి గుజ్జల వరలక్ష్మి,సర్పంచ్ తేజశ్వ ణీ, మండల కన్వీనర్లు గోవిందరెడ్డి, పవన్కుమార్, యూత్ కన్వీనర్ శ్రీనివాసులు,ఎంపిటిసి వడ్డే శ్రీనివాసులు, ముస్లీం,మైనార్టీ నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ, ము స్లీం,మైనార్టీ,బిసి వర్గాలలోని పేద యువతులకు అందించడం కోసం వైఎ స్సా ఆర్ పెళ్లి కానుక పథకం అమలు చేస్తున్నట్లు జీఓ విడుదల చేసిన సంద ర్భంగా సోమవారం అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీలో జాకీర్ కొట్టాలలోని వైఎస్సా ఆర్ విగ్రహనికి పూలమాలలు వేచి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ని ముస్లీం,మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ,బిసిల పేద అమ్మా యిల సంక్షేమమే ధ్యేయం గా సిఎం వైఎస్.జగన్మో హన్రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతూ వారికి వివాహానికి ఆర్థికంగా అండగా ఉండడం జరుగు తుందన్నారు.ఈ పథకం అక్టోబర్ 1 నుంచి అమలు చేస్తు ఎన్నికల సమయ ంలో ఇచ్చిన మారో హామీని నేర్వచడం జరుగుతుందన్నారు. కార్యక్ర మం ఎంపిటిపి వెంకటేశ్వర్లు,నాయకులుమాధన్నయాదవ్, గుజ్జలఈశ్వరయ్య, గోపాల్రెడ్డి,వలి, షామీర్బాషా,మున్నా, శివారెడ్డి,గోపి పాల్గొన్నారు.



వైఎస్సాఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం


Government of Andhra Pradesh

**TADIPATRI MUNICIPALITY**

**"e" Procurement Notice**

| | | |
|---|---|---|
| 1. | "e" Procurement Notices | 11 to 17/2022-23/15th FC/GEN/E1 |
| 2. | Works & Amount | 15th Finance Commission Grant : (2 Nos)Rs.23.00 Lakhs<br>CMDF Grant : (1 No) Rs.12.00 Lakhs<br>Municipal General Funds : (4 No) Rs.6.60 Lakhs |
| 3. | Tender Download Starting Date | 14-09-2022 at 10.00 A.M. |
| 4. | Last date / Time of receipt of Tender | 28-09-2022 at 05.00 P.M. |
| 5. | Name and Address of Concerned | Municipal Commissioner Tadipatri |

Further details can be see tender.apeprocurement.gov.in

Sd/- Commissioner, Tadipatri Municipality

